ఈనాడు
E-PAPER

April 26, 2015



# మన ఇల్లు సురక్షితమేనా!

**తెలుసుకునే పరిజ్ఞానాన్ని రూపొందించిన ట్రిపుల్ ఐటీ ● 'ఈనాడు'తో ప్రొ.ప్రదీప్‌కుమార్**

ఈనాడు, సిటీ బ్యూరో ప్రధాన ప్రతినిధి: భూకంపం వచ్చినప్పుడు మన ఇల్లు ఎంతమేరకు తట్టుకోగలుగుతుంది? ఆ ఇంట్లో నివాసం ఉండటం ఎంతవరకు క్షేమకరం? ఈ విషయాలను తెలుసుకోడానికి హైదరాబాద్‌లోని ట్రిపుల్ ఐటీ సాంకేతిక నిపుణులు అత్యాధునిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేశారు. నాలుగైదు నెలల్లో ఇది ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ట్రిపుల్ ఐటీ ప్రొఫెసర్, ఎర్త్‌క్వేక్ ఇంజినీరింగ్ సెంటర్ ప్రధాన ప్రతినిధి ఆర్.ప్రదీప్‌కుమార్ 'ఈనాడు'కు తెలిపారు. దేశవ్యాప్తంగా భూకంప తీవ్రత ఉన్న ప్రాంతాలను గుర్తించినా కూడా చాలామంది ఇళ్ల నిర్మాణంలో సాంకేతికంగా ఎటువంటి ముందు జాగ్రత్తలు తీసుకోవడం లేదు. గుజరాత్ భూకంపం తర్వాత కేంద్రం ఆదేశం మేరకు హైదరాబాద్‌లోని ట్రిపుల్ ఐటీ నిపుణులు దీనిపై పరిశోధించారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లోని ఇళ్లపై పరిశీలించి ఆ సమాచారం ఆధారంగా ఒక పరిజ్ఞానాన్ని రూపొందించారు. ఇంటికి ఎన్నడుగుల పునాది వేశారు, శ్లాబ్‌లకు ఎటువంటి సామగ్రి వాడారు తదితర వివరాలను అందజేస్తే తాము రూపొందించిన ప్రత్యేక గ్రాఫ్‌ల ఆధారంగా ఈ ఇంటిని పరిశీలించి భూకంపం వస్తే ఎంతవరకు సురక్షితమో తెలియజేయగలమని ప్రదీప్‌కుమార్ తెలిపారు. తమ పరిశోధన తుదిదశకు వచ్చిందన్నారు. విషయాలన్నింటిని త్వరలోనే వెల్లడిస్తామన్నారు. తాము చండీగఢ్‌లో ఏడు భవనాలకు, హైదరాబాద్‌లో కొన్ని భవనాలకు భూకంప తీవ్రతను గుర్తించే సెన్సర్లను అమర్చామన్నారు.